ప్రజాశక్తి

గురువారం 12 అక్టోబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

33/11 కెవి స్థానంలో..

త్వరలో ఆటోమేటెడ్ కంటైనర్ సబ్‌స్టేషన్లు

సబ్ స్టేషన్లలో ఉపయోగించే పరికరాలు

- స్కాడా ఆధారిత టెక్నాలజీలోకి ఎపి ఇంధన శాఖ
- సాగర తీర ప్రాంతాలకు తొలి ప్రాధాన్యం
- రుషికొండ సబ్‌స్టేషన్ కన్వర్షన్ పనిలో అధికారులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ఎపిఇపిడిసిఎల్ ఇంజినీరింగ్, సాంకేతిక విభాగ అధికారులు తీవ్ర కృషి చేస్తున్నారు. సరికొత్త టెక్నాలజీతో రూపొందిన ఆటోమేటెడ్ కంటైనర్ సబ్‌స్టేషన్లను ప్రవేశపెట్టబోతున్నారు. 33/11 కెవి స్టేషన్లలో కరెంట్ ట్రిప్ అయితే క్షణాల్లో విద్యుత్ ఆన్ అయిపోయే వ్యవస్థే ఈ ఆటోమేటెడ్ టెక్నాలజీ. సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడా ఆధారిత) సాఫ్ట్‌వేర్ ద్వారా ఇది పనిచేస్తుంది. ఇప్పటికే విశాఖలోని అవుటర్ హార్బర్‌లోని 33 కెవి సబ్‌స్టేషన్‌లో పైలట్ ప్రాజెక్టుగా ట్రయల్ రన్ అమలు చేశారు. తర్వాత రుషికొండలో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసే దిశగా ఎపిఇపిడిసిఎల్ యంత్రాంగం కదులుతోంది. ముఖ్యంగా ఎపిలో తొలిసారి విశాఖ సర్కిల్ పరిధిలో 33/11 కెవి సబ్‌స్టేషన్ల స్థానంలో అత్యాధునిక ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అదనపు వ్యయాభారం కూడా దీనికి ఉండదని ఇంజినీర్లు చెబుతున్నారు. పాత సబ్‌స్టేషన్లనే కన్వర్షన్ మోడ్‌లోకి తేనున్నారు. ఇప్పటివరకూ అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఎండాకాలం, ఇతరత్రా సమస్యల కారణంగా 33/11 కెవి సబ్‌స్టేషన్లలో లోడ్ అధికమై ప్రమాదాలు తలెత్తి విద్యుత్‌కు అవస్థలు పడే పరిస్థితులున్నాయి. వీటన్నిటికీ చెక్ పెట్టేలాగ ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్లను అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లు ఉన్న పలు చోట్ల పెట్టే దిశగా రాష్ట్ర విద్యుత్ శాఖ అడుగులు వేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్‌కు చెందిన ఉన్నతాధికారులు తాజాగా 'ప్రజాశక్తి'కి వివరించారు.

కోస్తా తీరానికే తొలి ప్రాధాన్యత

ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ శాఖ ప్రతిపాదనల ప్రకారం ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్లను కోస్తా తీరం వెంబడి పెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ దసరాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మిగతా 2లో..

సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించి..

రైతాంగాన్ని ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి : తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. వరి సాగు జిల్లాలో గణనీయంగా తగ్గిందని, రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. బుధవారం అనకాపల్లి లోని కార్మిక, కర్షక భవన్‌లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, జి.కోటేశ్వరరావు, బి.ప్రభావతిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరి సాధారణ సాగు విస్తీర్ణం 1,36,460 ఎకరాలకుగానూ లక్షా ఆరు వేల ఎకరాల్లో పంట నమోదైందని తెలిపారు. సెప్టెంబర్ 30 వరకూ పంట సాగు నమోదు చేసినా 78 శాతానికి మించి సాగుకాలేదన్నారు. పాయకరావుపేట, నక్కపల్లి, రాంబిల్లి మండలాల్లో సాధారణ విస్తీర్ణంలో సగం కూడా పంట నమోదుకాలేదని తెలిపారు. వర్షాల్లేక వేసిన పంటలు మిగతా 2లో..

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయని, మరికొన్ని దారి మళ్లించబడ్డాయని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 22701 విశాఖపట్నం - విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను, 22702 విజయవాడ - విశాఖపట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 16 నుంచి 21 వరకూ, 17219 మచిలీపట్నం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 16 నుంచి 22 వరకు, 17220 విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 17 నుంచి 23 వరకు రద్దు చేశారు. 13351 ధన్‌బాద్ - అలెప్పీ బొకారో ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 15 నుంచి 20 వరకు, 12889 టాటానగర్ - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 20న, 18111 టాటా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 19న, 12835 హతియా - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 15, 17 తేదీల్లో, 12376 జసిదిహ్ - తాంబరం ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 18న, 22837 హటియా - ఎర్నాకులం ఎసి ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 16న దారి మళ్లించారు.

ఆయా రైళ్లు సాధారణ మార్గమైన నిడదవోలు - ఏలూరు - విజయవాడ మీదుగా కాకుండా మళ్లించిన మార్గమైన నిడదవోలు - భీమవరం టౌన్ - గుడివాడ - విజయవాడ మీదుగా నడుస్తాయి. ప్రజలు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని త్రిపాఠి అభ్యర్థించారు.

అనకాపల్లిలో విఒఎల ఆందోళనకు మద్దతు తెలుపుతున్న నాగ జగదీష్

వార్త 8లో..

కాలపరిమితి సర్క్యులర్‌పై..

విఒఎల ఆగ్రహం

ది హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ కాంట్రాక్టర్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ లి.బి.-1997 మల్కాపురం, విశాఖపట్నం

మహాజన సభ సమావేశము

ఇందు మూలముగా యావన్మంది సంఘ సభ్యులకు తెలియజేయునది. ఏమనగా ఈ సంఘము యొక్క మహాజన సభ తేది : 31-10-2023 మంగళవారం సా॥5.00 గం॥లకు వైష్ణవి కళ్యాణ మండపం, శ్రీహరిపురం, పిలకవానిపాలెం, ఎస్.బి.ఐ. కోరమండల్ శ్రీ హరిపురం బ్రాంచి వద్ద విశాఖపట్నంలో జరుపబడునని తెలియజేయడమైనది.

అజెండా / చర్చనీయాంశములు

1. 2023 ఏప్రిల్ నుండి 2023 సెప్టెంబరు వరకు జమ ఖర్చులపై చర్చ.
2. మన సంస్థ కార్మికులకు జరగబోయిన Wage Revision (ఎగ్రిమెంట్) పై చర్చ.
3. శ్రీ మూల ధనుంజయరావు సంఘమునకు వ్యతిరేక కార్యకలాపాలు చేసినందున, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు సంఘ సభ్యత్వం నుంచి తొలగించుటకు సర్వ సభ్య సమావేశంలో చర్చించి చర్యలు తీసుకొనుట గూర్చి చర్చ.
4. అధ్యక్షుని అనుమతితో ఇతర విషయములు.

ఇట్లు

పాలక వర్గ సభ్యులు

హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ కాంట్రాక్టర్ లేబరు కో-ఆపరేటివ్ సొసైటీ లి.బి.-1997, మల్కాపురం, విశాఖపట్నం.

ఉపా కేసులపై నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేలా ప్రజా, పౌర హక్కుల నేతలు, జర్నలిస్టులు, లాయర్లపై అక్రమంగా బనాయించిన ఉపా కేసులను ఉపసంహరించాలని, ఎన్ఐఎ దాడులను ఆపాలని పౌర, ప్రజా, మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆయా సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సార్వభౌమ, లౌకిక, గణతంత్ర ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నిరంకుశ దాడులకు పాల్పడటం దారుణమన్నారు. ఉపా కింద అరెస్ట్ చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని కోరారు. న్యూస్‌క్లిక్ కార్యాలయంపైనా, పాత్రికేయులపైనా ఢిల్లీ పోలీసులు చేసిన దాడిని ఖండించారు.

కార్యక్రమంలో నాయకులు పి.చంద్రశేఖర్, ఎం.లక్ష్మి, వెంకటలక్ష్మి, అనురాధ, డి.లలిత, పద్మ, అన్నపూర్ణ, బి.వెంకటరావు, సలీం, సీతారాం, గోవింద్, నాగభూషణం, శ్రీను, అప్పలరాజు, ఎస్.సూరప్పడు, ఎస్‌కె.రెహమాన్, రవి పాల్గొన్నారు.

14, 15 తేదీల్లో 'జీతో 'ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జీతో విశాఖపట్నం చాప్టర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదీలలో సిరిపురం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జీతో చాప్టర్ జాతీయ అధ్యక్షురాలు ప్రేరణ బైద్ తెలిపారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే ఎగ్జిబిషన్‌లో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖ వస్త్రాలు, జ్యూయలరీ, హోండెకార్, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, హేండీక్రాఫ్ట్స్, నెయిల్ ఆర్ట్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫుడ్ కోర్టు ప్రత్యేకంగా ఉంటుందన్నారు. ప్రదర్శనతో పాటు అమ్మకాలు ఉంటాయన్నారు. ప్రవేశం ఉచితమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాఫిల్ లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో రూ.100 చెల్లించాలన్నారు. డ్రాలో రూ.2 లక్షల విలువైన బహుమతులను విజేతలకు అందజేస్తామన్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను శనివారం ఉదయం 10 గంటలకు విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రారంభిస్తారని, మిస్ సౌత్ ఇండియా 2023 ముస్కాన్ నాయర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటలకు ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ఇది లాభాపేక్ష కోసం నిర్వహిస్తున్నది కాదన్నారు. దీని నిర్వహణ ద్వారా వచ్చే లాభాలను జీతో చాప్టర్‌కు జమ చేసి సంస్థ ద్వారా చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలకు ఈ నిధులు వినియోగిస్తామన్నారు. సమావేశంలో కృష్ణానిరావు, మీనా గోపీ, ప్రేమ్ నాథ్, కామ్నా సింఘి పాల్గొన్నారు.

921వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 921వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, కె.నర్సింగరావు, చంద్రశేఖర్, ఎస్.సూరప్పడు పాల్గొన్నారు. పోరాటాలతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామన్నారు.

బజాజ్ కొనుగోళ్లపై ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వరుణ్ బజాజ్ 31వ వార్షికోత్సవ, దసరా సంబరాల్లో భాగంగా ప్రతి బజాజ్ కొనుగోలుపై రూ.6500 క్యాష్ డిస్కౌంట్ అందిస్తున్నామని వరుణ్ బజాజ్ సిఇఒ శ్రీనివాస్ తెలిపారు. అంతేకాకుండా 90 శాతం వరకు ఫైనాన్సు సౌలభ్యంతో పాటు పాత టూ వీలర్ ఎక్స్ఛేంజ్‌లో మార్కెట్ ధర కంటే రూ.7500 ఎక్స్ఛేంజ్ ధర కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆఫర్లు నగరంలోని సిరిపురం, మధురవాడ, ఇసుకతోట శాఖల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కొనుగోలుదారుల నమ్మకాన్ని తమ సంస్థ కలిగి ఉందన్నారు. విశాఖ నగరంలో విశేష ఆదరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి..

త్వరలో ఆటోమేటెడ్ కంటైనర్ సబ్‌స్టేషన్లు

మోహన్‌రెడ్డి క్యాంపు ఆఫీసు రుషికొండలో ఏర్పాటు చేసే దిశగా పనులు చకచకా సాగుతున్నాయి. అక్కడ భవనాలూ సిద్ధమయ్యాయి. కొండపైకి వెళ్లే దారిలో ఇరువైపులా పూలమొక్కలనూ సిద్ధం చేశారు. ప్రస్తుతం రుషికొండ సబ్‌స్టేషన్ పరిధిలో రెండు వేల మంది వినియోగదారులున్నారు. ఈ సబ్‌స్టేషన్‌ను ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్‌గా మారుస్తున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 15కే అది సిద్ధం కానుంది.

హార్బర్ ఏరియాలో పైలట్ ప్రాజెక్టు

హార్బర్ ఏరియాలో తొమ్మిది వేల మంది వినియోగదారులు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్నారు. ఈ హార్బర్ సబ్‌స్టేషన్ పరిధిలో విశాఖ టెర్మినల్ కంటైనర్ కార్పొరేషన్ (విసిటిపిఎల్) ఉంది. దీంతో అధిక లోడ్ ఈ స్టేషన్‌పై పడుతోందని అధికారులు చెబుతున్నారు. దీన్ని అధిగమించేందుకు ఇప్పటికే కంటైనర్ ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. ఈ సబ్‌స్టేషన్‌ను ఆటోమేటెడ్ చేయడం వల్ల కెజిహెచ్ పరిసర ప్రాంతాలు, పాండురంగాపురం, టౌన్ కొత్తరోడ్డు పరిధిలోగల 30 వేల మంది వినియోగదారులకు లబ్ది చేకూరే అవకాశాలున్నాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఎండిపోతున్నాయన్నారు. జూన్ ఒకటి నుంచి సెప్టెంబరు 30 వరకు 694.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సివుండగా 609.5 మిల్లీమీటర్లు కురిసిందని, చాలాచోట్ల వర్షపాతం లోటు ఉందని పేర్కొన్నారు. పరవాడ, అనకాపల్లి, మాకవరపాలెం, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, రాంబిల్లి మండలాల్లో వర్షపాతం లోటు ఉందన్నారు. సాగైన పంటలో పెట్టుబడులకు కూడా పంట దిగుబడులు వచ్చే అవకాశంలేదన్నారు. కరువును పరిగణనలోకి తీసుకొని స్వల్పకాలిక పంటలకు విత్తనాలను రైతుకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. జలాశయాల నిర్వహణ సరిగాలేక తాండవ, రైవాడ, కోణాం, పెద్దేరు జలాశయాల కింద 75,414 ఎకరాల ఆయకట్టుకు 57,037 ఎకరాల్లో మాత్రమే వరి పంట సాగైందన్నారు. వర్షాభావంతో నక్కపల్లి మండలంలో 5,125 ఎకరాలకు 1212 ఎకరాల్లో (24 శాతం), పాయకరావుపేటలో 7,920 ఎకరాలకు 255 ఎకరాల్లో (36 శాతం), రాంబిల్లిలో 6,815 ఎకరాలకు 3,130 ఎకరాల్లో (46 శాతం) వరి పంట నమోదైందని తెలిపారు. ప్రస్తుత వరి పంటలకు సరిపడా ఎరువులను ఆర్‌బికెల్లో అందుబాటులో వుంచాలన్నారు. వర్షాభావం, సాగు, దిగుబడులను దృష్టిలో పెట్టుకొని పంట రుణాలను రద్దు చేసి రైతును ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రోడ్డు భద్రతా నియమాలపై ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిలపాలెం నాలుగు రోడ్ల కూడలి వద్ద బుధవారం అవగాహన కల్పించారు. వీడియోలను ప్లే చేస్తూ సుప్రా వాహనంపై ఈ కార్యక్రమం చేపట్టారు. ఎంవిపి శాంతి భద్రతల సిఐ మల్లేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ వి.కనకరావు పాల్గొన్నారు.

బాలికా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : 'ఆడపిల్లలను రక్షిద్దాం - అండగా నిలబడదాం' అన్న నినాదంతో బాల వికాస ఫౌండేషన్ రూపొందించిన పోస్టర్‌ను బుధవారం ఉదయం ఎయు సోషల్ వర్క్ విభాగంలో డాక్టర్ హరనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల రక్షణకు అందరూ పాటుపడాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న అకృత్యాలపై విచారం వ్యక్తం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, విద్యార్థులు శ్రావణి, సుప్రియ, మౌనిక, సిరిజా, యాష్, మనీషా కొయిరాలా పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE
IA 220/2020 IN OS NO. 47/2018
&
IA 441/2018 IN IA 116/2018
IN OS 47/2018

Between:
Boddeda Venkata Apparao ...SPetitioner
And:
Yendredla Apparao (died) and 2 others ...Respondents
To:
Respondent No.3
Attcha Hymavathi wife of Bhaskarreddy, Hindu, Aged about 30 years, H.NO 51-1-7/1, Nakkavanipalem, Visakhapatnam 13

NOTICE

Please take notice that the above petition posted to for your appearance on **20-10-2023** at about **10-30 A.M.** before the Honourable Court in person or through your advocate failing which the matter will be decided exparte.

M.JAYARAM,
B.S.V.RAJUGOPAL,
K.SANTOSH KUMAR
Advocates, Anakapalle.
Anakapalle
Dt:11-10-2023

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P.16/2023

Between:-
Pulagam Rama VenkataDurga Prasad Reddy ......PETITIONER
And:
Malla Harish Rama Venkata Naga Santoshkumar and others. .....RESPONDENTS

NOTICE TO RESPONDENT NO.1.

Hearing date: 20-10-2023.
1. Malla Harish Rama Venkata Naga Santhoshkumar, R/o. Redcherry bakery, Lankilapalem, Visakhapatnam (office) District, house Gajuwaka, Ph. No. 8096884445.

ఇందు మూలముగా పైన తెలిపిన ప్రతివాదుకి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా మరియు విజయనగరం టౌన్, ప్రదీప్‌నగర్, కార్తీకేయ ఎన్‌క్లేవ్, H.No.103 కాపురస్తులు పులగం వీరరాఘవరెడ్డి సూర్యనారాయణ గారి కుమారుడు పులగం రామవెంకట దుర్గాప్రసాద్ రెడ్డి గారు తనకున్న అప్పులు చెల్లించశక్తి లేని వాడనని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.16/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 20-10-2023 దిన ఉదయం గం|| 10-30 ని||** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

B.DEEPIKA,
P.KARUNAKAR,
Advocates for the petitioner,
VIZIANAGARAM
Mobile No. 8125158361.

దావా సమన్లు
మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 29 / 2023

Between:
The Federal Bank Ltd, Anakapalli
. . . వాది
And:
Gajanithi Srihari & others
. . . . . . ప్రతివాదులు
To
Defendant No. 1
Sri Gajanithi Srihari, S/o. Narasimharao, DAV Public School, Phoolbagh Road, Anakapalle

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు బ్యాంకునందు లోను తీసుకొని తిరిగి తీర్చనందున, బ్యాంకు వారు మీపై పై కోర్టులో దావా వేసి సదరు బాకీ మీ వద్ద నుండి రాబట్టుకోరి, శ్రీకోర్టు వారి ఆర్డరు మేరకు మీకు కోర్టు నోటీసులు ఎన్నిమార్లు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు పబ్లికేషను దారా మీకు నోటసు పంపడమయినది. కావున **తేది: 30-10-2023ది పగలు 10-30 ని||లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ యొక్క అభ్యంతరముకు తెలియజేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడ మగును.

కె.వి.వి.వేణుగోపాల్‌రావు
వాదితరపు న్యాయవాది, అనకాపల్లి
అనకాపల్లి
సెల్: 9949454988
తే:11-10-23

రిక.నెం.1390 /ఏ/
తేది 10/10/2023

తహశీల్దార్ వారి కార్యాలయం
గోపాలపట్నం

పత్రికా ప్రకటన

గోపాలపట్నం మండలం కాపురస్తులు శ్రీ.రఘుపాత్రుని శివ ప్రసాద్ తండ్రి మురళి కృష్ణ రావు డోర్ నెం.1-140/10, ఫ్లాట్ నెం.SF-2, శ్రీ సాయి ప్రిన్స్ అపార్ట్ మెంట్, సుసర్ల కాలనీ, గోపాలపట్నం గ్రామం వారు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామం పేరు	సర్వే నెం	విస్తీర్ణము
గోపాలపట్నం గ్రామం	44-1 A Part	38 చ.గజాలు Undivided share
	Total	38 చ.గజాలు

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములుండినచో ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలక్టరు మరియు కాంపిటేంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టరు కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహశీల్దార్, గోపాలపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది.

తహశీల్దార్,
గోపాలపట్నం మండలం, విశాఖపట్నం

IN THE HONOURABLE COURT OF THE FAMILY JUDGE AT VIZIANAGARAM
F.C.M.C. 4/2022

Between :
Kakarlapudi Lakshmi .....Petitioner
And :
Kakarlapudi Krishnam Raju ...Respondent

To,
Kakarlapudi Krishnam Raju, S/o Subbaraju, Private employee, R/o G-1, Phase-IV, A-Block, Srinivasa Nagar, Srinidhi Apartments, Driver's Colony, Old Gajuwaka, VISAKHAPATNAM

NOTICE

Please take notice in the above case, the petitioner claiming maintenance to her, is posted to **30-11-2023**, for your appearance at **10.00.a.m** before the above court. You are hereby inform to attend on that day either in person or through an advocate, failing which the matter will be heard in exparty.

S.S.S.S.V.R.M. RAJU,
Advocate, Vizianagaram
Cell: 8790826711

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎండిఒ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సభ్యుల సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు ఎండిఒ పి.వెంకటరమణ బుధవారం తెలిపారు.

10వ వార్డులో గడపగడపకూ...

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వార్డు పరిధిలోని సుందర్‌నగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలనడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ప్రతి లబ్దిదారునికీ అందేలా కృషి చేయాలని సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జగ్గంపిల్ల అప్పలరాజు, పతివాడ కనకరాజు, పతివాడ వెంకటలక్ష్మి, బొండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చేరువలో పోస్టల్ సేవలు

ప్రజాశక్తి- ఆనందపురం : పేదలకు భద్రత కల్పించేలా గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను విస్తృత పరుస్తున్నట్లు ఆనందపురం సబ్ పోస్ట్‌మాస్టర్ బి.కృష్ణ పేర్కొన్నారు. బుధవారం గిడిజాల గ్రామంలో పోస్టల్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎపి వెస్ట్ సబ్ డివిజన్ అధికారి ఎం.సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆనందపురం సబ్ ఆఫీస్ టీమ్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ప్లాస్టిక్స్ ఫర్ చేంజ్ అనే స్వచ్ఛంద సంస్థ సహాయంతో గ్రామాలకు దూరంగా ఉండే వ్యక్తుల కోసం పోస్టల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్ కార్డు నుంచి బ్యాంకు సేవలు లేనివలన కూలీలను గుర్తించి వారి వద్దకే వెళ్లి పోస్టల్ ఖాతాలో 17 మందికి ఖాతాలు తెరిచారు. ఈ కార్యక్రమంలో గిడిజాల బిపిఎం రాంబాబు, ఆనందపురం సబ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ పాల్గొన్నారు.

చేతుల శుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి- ఆనందపురం : చేతులను శుభ్రం చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండవచ్చని మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ టిఎంఒ దూడ రమేష్ పేర్కొన్నారు. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యాన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా ఆనందపురం జడ్‌పి హైస్కూల్లో 6, 7, 8, తరగతుల పిల్లలకు బుధవారం హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్‌కు 7 పద్ధతులను వివరించారు. హ్యాండ్ వాష్ చేయకపోతే వచ్చే అనారోగ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు, మ్యాజిక్ బస్ సిబ్బంది, యూత్ మెంటర్ రవణమ్మ పాల్గొన్నారు.

ఉప ఆలయాలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి -సింహాచలం: సింహాచల దేవస్థానం ఉప ఆలయాలైన పైడితల్లమ్మ ఆలయానికి రూ.35 లక్షలు, బంగారమ్మ ఆలయానికి రూ.10 లక్షలు కేటాయించాలని కోరుతూ దేవస్థానం ఇఒకు గంట్ల శ్రీనుబాబు వినతిపత్రం అందించారు. స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులు వరాహ పుష్కరిణిలో స్నానమాచరిస్తారని, దీన్ని ఆహ్లాదకరంగా తయారు చేయాలని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని కోరారు.

బండారు వ్యాఖ్యలు అనుచితం

ప్రజాశక్తి -మధురవాడ : మంత్రి రోజాపై బండారు వ్యాఖ్యలు అమానుషమని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా రాణి పేర్కొన్నారు. బుధవారం ఎండాడ వైసిపి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. టిడిపి మహిళా కన్వీనర్ అనిత నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు.

క్షేత్ర స్థాయి పరిశీలనతో సమస్యలు పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

ప్రజాశక్తి -భీమునిపట్నం : వచ్చిన వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక ఎండిఒ కార్యాలయ వేదికగా జివిఎంసి 4 వార్డులు, మండల పరిధిలోని సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. భీమిలి ఆర్‌డిఒ ఎస్.భాస్కరరెడ్డి, తహశీల్దార్ సి హెచ్.వి.రమేష్, ఎండిఒ పి.వెంకటరమణ, జోనల్ కమిషనర్ బి.రాము పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 వినతులు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ, ప్రాధాన్యత వారీగా సమస్యలు గుర్తించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరించే క్రమంలో ఇబ్బందులు ఉంటే వాటిని ఎలా అధిగమించాలో ఆలోచన చేయాలని సూచించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 40 మంది ఎంపిక

ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక బొగ్గు రోడ్డు, శ్రీ కృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 40 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ బి నరసింగరావు తెలిపారు. వరుణ్ బజాజ్, జనపక్ కన్స్ట్రక్స్, జన్యాక్ట్ సాఫ్ట్‌వేర్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ నరసింగరావు, ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ చిట్టి రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

పౌష్టికాహార సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-మధురవాడ : మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 106 మంది క్షయ రోగులకు అరబిందో ఫార్మా కంపెనీ సమకూర్చిన పౌష్టికాహార సరుకులను ఆసుపత్రి టిబి యూనిట్ సిబ్బంది అందించారు. కందిపప్పు, 15 కోడి గుడ్లు, పాల పౌడర్, రాగి పిండి, వేరుశనగ, ఒక ఆయిల్ ప్యాకెట్ తదితర సుమారు రూ.700 విలువ చేసే సరుకులను పంపిణీచేశారు. క్షయ రోగులకు సరైన ఆహారం అందక రోగనిరోధక శక్తి తగ్గుతుందని వారికి పౌష్టికాహారం అందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురవాడ టిబి యూనిట్ సూపర్‌వైజర్లు వి.వీరబ్రహ్మం, సురేష్, గోపి, అనూష, రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పౌష్టికాహార సరుకులు అందిస్తున్న వీరబ్రహ్మం

యుపిఎస్‌సిపై గీతం విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మధురవాడ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) పోటీ పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధం అవ్వాలి అనే అంశాలపై అవగాహన కల్పించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యాన బుధవారం యుపిఎస్‌సి కాంక్లేవ్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాఖలోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం అధికారి విశ్వాంజలి మురళీధర్ గైక్వాడ్, ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ ట్రైనీ అధికారి డి.సూరజ్ హజారె విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం అధికారి విశ్వాంజలి మురళీధర్ గైక్వాడ్ మాట్లాడుతూ, యుపిఎస్‌సిలో ఏ కేడర్‌కు ఎంపిక కావాలనుకుంటున్నారో స్పష్టతతో ఉండాలని, ఒకసారి వైఫల్యం చెందినా నిరుత్సాహ పడకుండా కారణాలు విశ్లేషించుకుని ముందుకు సాగాలని చెప్పారు. ఇంజినీరింగ్ వంటి వృత్తి విద్యనభ్యసించేవారు యుపిఎస్‌సిలో విజయం సాధించాలంటే తమ సబ్జెక్టులలోనూ లోతైన అవగాహన కలిగి ఉండాలని, మూడో ఏడాది నుంచే ప్రయత్నాలు ప్రారంభించాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు.

ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ ట్రైనీ అధికారి డి.సూరజ్ మాట్లాడుతూ ఐఎఎస్, ఐపిఎస్ వంటి కేంద్ర సర్వీసులలోకి ఎంపిక కావడం ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో ప్రతి రోజూ కొత్త విషయాన్ని తెలుసుకోవడం, సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం సంతృప్తిని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో గీతం కెరీర్ ఫుల్‌ఫిల్ మెంట్ డైరెక్టర్ సి.వి.శ్రీరామ్, కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్, అదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్.బి.రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సోఫా రిపేర్ దుకాణం దగ్ధం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక రజక సంతపేట వద్ద ఉన్న సోఫా రిపేర్ దుకాణం బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. చిట్టివలస ఫైర్ ఆఫీసర్ జి.శ్రీనివాసరాజు కథనం ప్రకారం... షార్ట్ సర్క్యూట్ కారణంగా సోఫా రిపేర్ దుకాణం పూర్తిగా దగ్ధమైంది. ఆస్తి నష్టం సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. సమాచారం అందుకున్న చిట్టివలస అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి మంటలను అదుపు చేశారు. ఫైర్ ఆఫీసర్ జి.శ్రీనివాసరాజు, సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో విస్డమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -తగరపువలస : సబ్బవరంలో ఇటీవల జరిగిన సాఫ్ట్ బాల్ పోటీల్లో స్థానిక విస్డమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతిభ కనబరిచిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులు బి.సుఖేష్, కె.యశ్వంత్‌ను కళాశాల డైరెక్టర్ పి.అనుపమ జ్యోతిర్మయి, కరస్పాండెంట్ ఎస్ఎ.చంద్రమౌళి కళాశాలలో అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుర్గాలమ్మ దసరా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ ఆలయంలో ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్న దసరా ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, అర్చకులు పట్నాల హరిప్రసాద్, పిళ్లా శ్రీను, జగుపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి- పద్మనాభం : అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నేరెళ్లవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8,9,10 తరగతుల బాలికలకు రక్తహీనతపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి నెలా రుతుక్రమం కారణంగా వచ్చే రక్తహీనతను వివరించారు. పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

గీతంలో బాలికలకు 'ఫైజర్' పాట్ శిక్షణ

ప్రజాశక్తి-మధురవాడ : ప్రముఖ ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ బాలికలకు బిఫార్మసీ కెమిస్ట్రీ కోర్సులో శిక్షణకు బుధవారం ఫైజర్ అటానమస్ టీం (పాట్) ప్రోగ్రాం పేరిట శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ సప్లై సైట్ లీడ్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ శర్మ హాజరై మాట్లాడారు. ఫైజర్ సంస్థ 2022 సంవత్సరంలో 47 మంది విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని గీతంతో కలిసి ప్రారంభించిందని, రెండవ బ్యాచ్‌లో 120 మంది విద్యార్థులను, ప్రస్తుత ఏడాది మూడవ బ్యాచ్ విద్యార్థులుగా 103 మంది గ్రామీణ ప్రాంతాల బాలికలను శిక్షణ కోసం ఎంపిక చేసామని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రధాన అర్హతగా 19 ఏళ్ల వయసు నిండిన బాలికలను వివిధ రాత పరీక్షలు, ఇంటర్వ్యూల ద్వారా సంస్థలో వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

'చంద్రబాబుపై వేధింపులు ఆపాలి'

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పలుచోట్ల ఆ పార్టీ నాయకులు బుధవారం నిరసనలు తెలిపారు.

విశాఖపట్నం : చంద్రబాబుపై పాలకుల వేధింపులు ఆపాలని కోరుతూ సమతానగర్‌లోని విశాఖ ఉక్కు శ్రామిక సంఘం (టిఎన్‌టియుసి) కార్యాలయంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, బొడ్డ శివరాజేష్‌యాదవ్, పంచదార్ల పెంటారావు, బొడ్డు రమణ, చట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు టిడిపి అధ్యక్షుడు రాగతి అచ్యుతరావు ఆధ్వర్యాన శ్రీహరినగర్ వేణు గోపాలస్వామి ఆలయం నుంచి పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తూ బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆబోతుల అప్పలనాయుడు, మూది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో టిడిపి ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యాన బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరిలోవ కాలనీ, శ్రీలీలాసుందరయ్యనగర్‌లో ఇంటింటికి వెళ్ళి అక్రమ అరెస్టును వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, దువ్వి తాతారావు, బండారు శంకర్రావు, పేరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఓటమి తథ్యం: గంటా

విశాఖ కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి తథ్యమని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన ఆ పార్టీ జోన్ - 1 ఇన్‌ఛార్జి దామచర్ల సత్య ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకుల సమావేశం జరిగింది. టిడిపి, జనసేన, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఆ సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని అన్నారు. ఏపిలో సుమారు 27 లక్షలకుపైగా దొంగ ఓట్లున్నాయని సాక్ష్యాత్తూ ఎలక్షన్ కమిషనే ప్రకటించిందని తెలిపారు. దొంగ ఓట్లు తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జివిఎంసిలో టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర నాయకులు టి.శివశంకరరావు, కోన తాతారావు, పంచకర్ల రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ మాట్లాడుతూ జగన్ తప్పుడు పద్ధతులను రాష్ట్రమంతా గమనిస్తోందన్నారు.

చిరస్మరణీయుడు పైడా సత్యనారాయణ

సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి -గాజువాక : పైడా సత్యనారాయణ చిరస్మరణీయుడని వక్తలు పేర్కొన్నారు. అరుణోదయ కళాసమితి ఆధ్వర్యాన బుధవారం సాయంత్రం మింది గ్రామంలో సంతాప సభ నిర్వహించారు. సత్యనారాయణ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, కార్మిక, ప్రజల రాజ్యం రావాలని కోరుకుంటున్న కమ్యూనిస్టు పార్టీలో సత్యనారాయణ చివరి వరకు పనిచేశారని తెలిపారు. ఒకపక్క ఉద్యోగం చేస్తూ మరోపక్క కార్మిక సమస్యలపై పోరాడారన్నారు. ప్రస్తుత పాలకుల విధానాల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిఐటియు నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు మాట్లాడుతూ, కార్మిక హక్కుల కోసం, కార్మికుల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి సత్యనారాయణ అన్నారు. సిపిఎం గోపాలపట్నం డివిజన్ కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ, ఎల్జి పాలిమర్స్ దుర్ఘటన సమయంలో సత్యనారాయణ, తాను కలిసి చేసిన పనిని ఒకసారి గుర్తుచేసుకున్నారు. ఎల్జి పాలిమర్స్ భూములను అదానికి అమ్మాలని చూస్తున్నారని, దీనిపై వెంకటాపురం గ్రామస్తులు ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు గుడివాడ అప్పలరామ్మూర్తి మాట్లాడుతూ అంకితభావం కలిగిన వ్యక్తి సత్యనారాయణ అన్నారు. బిహెచ్‌పివిలో తాను, సత్యనారాయణ కలిసి స్టోర్‌లో పనిచేశామన్నారు. డ్యూటీలో నిబద్ధతతో ఉండేవారని చెప్పారు. అరుణోదయ కళా సమితి అధ్యక్షులు రెడ్డిపల్లి నానాజీ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఈటి శ్రీరాములు, వరి వెంకటరావు, పైడా సత్యనారాయణ సతీమణి సూర్యకాంతం, సిగటాపు అప్పలరాజు పాల్గొన్నారు.

సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

కేంద్రప్రభుత్వ విధానాలతో పెన్షనర్లకు నష్టం

ప్రజాశక్తి -మాధవధార : కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెన్షనర్లు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు పేర్కొన్నారు. అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం బుధవారం కళింగనగర్‌లోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరి అప్పారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నియమించిన బిడబ్ల్యుడబ్ల్యుసి పింఛన్‌దారుల సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. పోర్టు 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోర్టు పింఛన్‌దారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.శివప్రకాశరావు పాల్గొన్నారు.

క్రికెటర్ భరత్‌ను సత్కరిస్తున్న జియ్యాని శ్రీధర్ తదితరులు

క్రికెటర్ భరత్‌కు సత్కారం

ప్రజాశక్తి-వేపగుంట : విశాఖపట్నం నుంచి అంతర్జాతీయ భారత టెస్టు క్రికెట్ జట్టుకు వికెట్ కీపర్‌గా చేస్తున్న ఆంధ్ర రంజీ టీం కెప్టెన్, ఇటీవల జరగిన భారత టెస్టు జట్టు వికెట్ కీపర్‌గా సత్తాచాటిన టీం ఇండియా ఆటగాడు కోనా శ్రీకర్ భరత్‌ను జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సత్కరించారు. తన చాంబర్‌లో భరత్‌తో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎంవి.పవన్ కార్తీక్, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి త్రో - బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధి కణితి హైస్కూల్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి త్రో బాల్ అండర్ 17 క్రీడా పోటీలకు ఎంపిక ప్రక్రియ, టోర్నమెంట్‌ను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థుల్లో టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, ఒత్తిడిని తట్టుకొనే శక్తి అలవడతాయని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైసిపి అధ్యక్షుడు బొడ్డ గోవింద్, నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఎన్నేటి రమణ, చిత్రాడ రమణ, బోండా గోవిందరాజులు, ఆడారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత సచివాలయ భవనం నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 88వ వార్డు పరిధి యాదవ జగ్గరాజుపేటలో శాశ్వత సచివాలయ భవనం నిర్మించాలని కోరుతూ మేయర్ గొలగాని హరివెంకటకుమారికి వార్డు వైసిపి నాయకులు ఎం.ముత్యాలనాయుడు వినతిపత్రం అందించారు. దీనిపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇస్తూ వస్తున్నామని, ఈ మేరకు ఆయనే స్వయంగా మేయర్‌కు సిఫార్సు చేస్తూ లేఖ ఇచ్చారని ముత్యాల నాయుడు తెలిపారు. దీనిపై మేయర్ స్పందిస్తూ ముందుగా గ్రామంలో కల్యాణ మండపం పనులు ప్రారంభిస్తామని, తర్వాత సచివాలయం భవనం నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్స్ నమ్మి శ్రీనివాస్, ప్రసాద్, మాడిస అప్పలరాజు, బంధం నూకరాజు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

విద్యుత్ భారాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యాన పలుచోట్ల బుధవారం కరపత్రాలను పంపిణీచేశారు.

గాజువాక : జివిఎంసి 72వ వార్డు పరిధి చినగంట్యాడ, కణితి రోడ్డులో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు జి.ఆనంద్ ఆధ్వర్యాన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్పారి విష్ణుమూర్తి, కెంగువ అచ్యుతరావు పాల్గొన్నారు.

పెందుర్తి : వేపగుంట బి.సి కాలనీలలో సిపిఐ నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.రాంబాబు, ఎన్.అసిరినాయుడు, మిన్నరావు, పరశురామ్, తాతారావు, కె.రామారావు, గణేష్, పాల్గొన్నారు.

ములగాడ : మల్కాపురంలో దుకాణాలకు, ఇంటింటికీ కరపత్రాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, నూనెల సూరిబాబు, గండి అప్పారావు, డి.గోపాలరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.లక్ష్మణమూర్తి

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఏడు నెలల నుంచి రావాల్సిన హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని జివిఎంసి 58, 59, 60 ప్యాకేజీ కార్మికులు వార్డు ఆఫీసు వద్ద నిరసన తెలిపారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు, సిఐటియు మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను అధికారులు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గత నెలలో అన్ని సెక్షన్ కార్మికులు సమ్మె చేస్తే 15 రోజుల్లో హెల్త్ అలవెన్స్, పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఆగస్టు నెల జీతం కొంత మంది కార్మికులకు పడలేదని, ప్రతి నెలా ఇలా మిస్సింగ్ జరుగుతుందో అధికారులు చెప్పాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కె.రమణ, సూరిబాబు, రాము, మురళీరాజు, లక్ష్మణ, గంగులు, అప్పారావు, లక్ష్మి, రవణమ్మ, రాజేశ్వరి తదితర్లు పాల్గొన్నారు.

'ఉత్తరం' నాదే : విష్ణుకుమార్‌రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యేను తానేనని బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చెప్పారు. బుధవారం తన కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ఎమెల్యేగా గెలుస్తానని భవిష్యవాణి వినిపించారు. డబ్బులు, మద్యం పంపిణీ చేయకుండా ఎవ్వరు పోటీ చేసినా తనదే గెలుపని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చిన పోటీ చేసినా తనదే విజయమన్నారు. పులివెందల నుంచి ఉత్తర నియోజకవర్గానికి వచ్చి పోటీ చెయ్యమని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానించారు. పొత్తు ఉన్నా, లేకున్నా, జగన్మోహన్‌రెడ్డి పోటీ చేసినా తన గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు.

ఆ వ్యాఖ్యలు హాస్యాస్పదం : కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై స్థాయి మరిచి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు అన్నారు. సీతమ్మధారలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపిలో ఉంటూనే టిడిపికి అనుకూలంగా మాట్లాడటం విష్ణుకుమార్ రాజుకే చెల్లిందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబు ద్వారా లబ్ధి పొందడానికే మాట్లాడటం తప్ప వేరొకటి లేదని పేర్కొన్నారు. 2024లో ఏ పార్టీ తరుపున పోటీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పద్మారెడ్డి, అల్లు శంకరరావు, శశికళ ఆళ్ల, శ్రీనివాసరావు, కటారి అనిల్‌కుమార్‌రాజు, వైసిపి నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

జిప్సా బాలికలకు ఖోఖో పోటీలు

ప్రజాశక్తి -గాజువాక : జిప్సా పరిధి పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఖోఖో పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జిప్సా అధ్యక్షులు పాలవలస భాస్కరరావు తెలిపారు. బుధవారం జరిగిన జిప్సా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. నవంబర్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలనుంచి రెండు టీమ్‌లు జూనియర్స్ (6,7 తరగతులు), సీనియర్స్‌గా 8 నుంచి 10 తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చుని చెప్పారు. జట్టుకు 11 మంది విద్యార్థులు ఉండాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన పాఠశాలలు ఈ నెల 30వ తేదీ లోపు టీమ్స్ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలని సూచించారు. పాల్గొనే విద్యార్థుల పూర్తి పేరు, తరగతి, ఐడి, ఆధార్ నంబర్‌తో స్కూల్ లెటర్ హెడ్‌పై కరస్పాండెంట్ సర్టిపై చేసి కమిటీ సభ్యులకు అందజేయాలని వివరించారు. ఆటలపోటీలు నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించి, విజేతలకు 10వ తేదీన బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. జిప్సా సభ్యులందరూ వారి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఈ ఆటల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న భాస్కరరావు

టోల్‌గేట్ తొలగించాలని వినతి

ప్రజాశక్తి -గాజువాక : అగనంపూడి టోల్‌గేట్‌ను తొలగించాలని జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై మేయర్ స్పందిస్తూ ఈ టోల్‌గేట్‌ను తొలగించాలని జివిఎంసి కౌన్సిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర రహదారుల శాఖకు పంపించామని, మరోసారి లేఖ రాస్తామని చెప్పారని సత్యనారాయణ తెలిపారు.

కనకదుర్గ శరన్నవరాత్రి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి -మాధవధార : మాధవధార సీతన్న గార్డెన్స్‌లోని కనక దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, 51వ వార్డు తెలుగుదేశం నాయకులు సనపల కీర్తి మాట్లాడుతూ, ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దవళ కుమారి, మూల అప్పారావు, లలిత, కూన సతీష్ కుమార్, పేడాడ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల పునర్విభజన గెజిట్‌ను వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-మాధవధార : కృష్ణా జలాల పునర్విభజన గెజిట్‌ను కేంద్రం వెనక్కి తీసుకోవాలని ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఒబిసి విభాగం చైర్మన్ మూల వెంకటరావు డిమాండ్‌చేశారు. కృష్ణా జలాల పున:పంపకంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారాన్ని కట్టబెడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలకు దారితీసేలా ఉందని తెలిపారు. తెలంగాణ ఎన్నికల సమయంలో బిజెపి తన రాజకీయ స్వార్థం కోసం చేసినట్లు ఉందని ఆరోపించారు. ఎన్నికలు ఎక్కడుంటే ఆ ప్రాంతంలో ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు బిజెపి ప్రకటనలు చేస్తోందని తెలిపారు. గతంలో కర్ణాటక ఎన్నికల సమయంలో కూడా అప్పర్ భద్ర నిర్మాణానికి రూ.5,300 కోట్లు ప్రకటించిందని, అప్పర్‌భద్ర వల్ల భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌కు ఎంతో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి మాట్లాడి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు.

ఫార్మా కార్మికులకు బోనస్ చెల్లించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఫార్మా కార్మికులు

ప్రజాశక్తి- పరవాడ:పరవాడ ఫార్మా పరిశ్రమలలో కార్మికులందరికీ 20 శాతం బోనస్ చెల్లించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మాట్లాడుతూ, పరవాడ ఫార్మా పరిశ్రమలో అక్టోబర్ నెల జీతంతో పాటు బోనస్ చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పరిశ్రమ యాజమాన్యాలు బోనస్ ప్రకటించలేదన్నారు. , పేమెంట్ ఆఫ్ బోనస్ యాక్ట్ ప్రకారం కార్మికుని జీతంతో పాటు బోనస్ ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు, పర్మినెంట్, హౌస్ కీపింగ్ అన్ని కేటగిరిలో కార్మికులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. 20 శాతం బోనస్ సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నేతలు గుమ్మళ్ల సింహచలం, ప్రసాద్, లోవరాజ్ తదితరులు పాల్గొన్నారు

న్యాయవాదుల నిరసన

వెల్ఫేర్ స్టాంప్ విలువ పెంచడంపై ఆందోళన

కోర్టు ముందు ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-చోడవరం : కోర్టులో ఫైల్ పిటిషన్ అతికించే వెల్ఫేర్ స్టాంప్ విలువ విపరీతంగా పెంచడం దారుణమని బుధవారం న్యాయవాదులు చోడవరం కోర్టు బయట ఆందోళన చేపట్టి, విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ మాట్లాడుతూ స్టాంపు విలువ పెంచడం ద్వారా కక్షిదారులపై విపరీతమైన భారం పడుతోందని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రైళ్ల నిలుపుదలకు వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో అన్ని సూపర్ ఫాస్ట్ రైలు సర్వీసులను ఆపాలని, ఎక్స్‌ప్రెస్ రైలులో జనరల్ బోగీలను పెంచాలని, కోరుతూ బుధవారం అనకాపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ దివాకర్ గుప్తాకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ప్రతినిధులు చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్,బండి అప్పారావు,బొడ్డు సోమరాజు, బొబ్బిలి గోవిందరాజులు,పల్లా సత్య అప్పారావు పాల్గొన్నారు.

తాగునీటికి గిరిజనం అవస్థలు

గెడ్డ నుంచి నీరు తెస్తున్న గిరిజన మహిళలు

ప్రజాశక్తి- దేవరాపల్లి : తాగునీటి కోసం గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బిటి దొర ఆరోపించారు మండలం లోని వాలాబు పంచాయతీ శివారు గ్రామాలైన కోడపల్లి రామన్న పాలెం గ్రామాలకు రెండు రోజులుగా తాగునీటి కుళాయిలు పనిచేయలేదని, దీంతో రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి గెడ్డ నీరు తీసుకొచ్చి ఇంటి అవసరాలకు తీర్చుకుంటున్నారన్నారు. వినియోగించడం తోతద్వారా రోగాల బారిన పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులకు కుళాయిలను పునరుద్ధరించాలని అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు

కాలుష్య కోరల నుంచి కాపాడండి

చినపూడి గ్రామాన్ని తరలించాలి : సిపిఎం ఆధ్వర్యాన గ్రామస్తుల ధర్నా

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న చినపూడి గ్రామస్తులు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : పరిశ్రమల కాలుష్యం నుండి చినపూడి గ్రామాన్ని తరలించి, ప్రజలను కాపాడాలని బుధవారం ఎపిఐఐసి జోనల్ కార్యాలయం ఆవరణలో చినపూడి నిర్వాసితులు ధర్నా చేశారు. సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ సమయంలో చినపూడి గ్రామాన్ని మినహాయించారు. దీంతో పరిశ్రమలో వెదజల్లుతున్న రసాయనిక వ్యర్థ పదార్థాలు కాలుష్యంతో చినపూడి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, ఏపీఐఐసీ కార్యాలయంలో, ఇతరత్రా ప్రభుత్వ అధికారులకు విన్నవించినా స్పందించకపోవడంతో ఆందోళన బాట పట్టామన్నారు. గ్రామాన్ని వేరొక చోటకు తరలించి కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని చినపూడి గ్రామానికి చెందిన మహిళలు వద్దులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ నివాసయోగ్యం లేని, కాలుష్యంతో బాధపడుతున్న చినపూడి తరలించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలకు భూములిచ్చిన గ్రామాన్ని తరలించకుండా, పరిశ్రమల్లో ఉపాధి కల్పించకుండా విస్మరించడం విచారకరమన్నారు. కాలుష్యకోరల్లో చిక్కుకుని, రక్షితనీరు లేక కొనుక్కోవాల్సిన దుస్థితి ఉందన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పునరావాసం కల్పించి చినపూడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. విద్యార్హత కలిగిన యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం జెడ్ఎం త్రినాథరావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండ్రపు సోమనాయుడు, ఎస్ఇజెడ్ నిర్వాసితుల సంక్షేమ సంఘం నాయకులు బుద్ద రంగారావు, గ్రామస్తులు జయమ్మ, నూకరత్నం, అప్పలనరస పాల్గొన్నారు.

ఉపాధిని నిర్వీర్యం చేస్తే ప్రతిఘటన

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన

కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ కార్మికులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి దేవరాపల్లిలో కొవ్వొత్తులతో కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టం నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ చట్టం ఉండాలన్నారు. వంద రోజులుపని, రూ.100 కూలీతో ప్రారంభమైన ఈచట్టం నేడు దేశార్థిక వ్యవస్థలో పెనుమార్పులు సాధించిందన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉపాధి హామీ చట్టం మరింతగా విస్తరించాలన్నారు. ఏడాదికి 200 రోజుల పనిదినాలు, రోజుకు రూ. 600 కూలి ఇవ్వాలని కోరారు. కేంద్రబడ్జెట్‌లో ఉపాధికి నిధులు పెంచాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు బిటి దొర, బి.నాగేష్, ఇరటఈశ్వరరావు జి, దేముడు యం, దేముడు బి, గోపాల్ పి, మహాలక్ష్మీ బి, హరి, పి.శ్రీరాం సోములసింహాచలం కె, రాము డి, సోమయ్యతో పాటు అధికసంఖ్యలో కూలీలు పాల్గొన్నారు

నైతిక విలువలతో కూడిన చదువు అవసరం

వివిధ వృత్తుల వేషధారణలో గ్లోబల్ స్కూల్ చిన్నారులు

ప్రజాశక్తి - పరవాడ: నేటి విద్యా విధానంలో సంస్కారం, నైతిక విలువలకు ప్రాధాన్యత నివ్వాలని విశాఖ ఫార్మాసిటీ డిజిఎం గిరిధర్ భక్తి అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికా అక్షరాస్యత ప్రాధాన్యత అంశంపై మండలంలోని వాడ చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం, డిబేట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా, ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించడం మరవద్దన్నారు. రాంకీ ఫౌండేషన్ మేనేజర్ డాక్టర్ కనుమెట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు హెచ్ఎం. పందిరి కనకేశ్వర రావు,ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

పరవాడ: సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఒకటో తరగతి విద్యార్థులు వివిధ వృత్తుల వేషధారణలో అలరించారు.ఆయా వృత్తుల్లో మహిళల పాత్రపై వారు ఉపన్యసించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని శిరీష వ్యయప్రయాసతో చిన్నారులను తీర్చిదిద్దిన విధానాన్ని వారి తల్లిదండ్రులు అభినందించారు.

విద్యార్థి మృతి బాధ్యులపై చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి.-అనకాపల్లి: పాయకరావుపేట, దుర్గానగర్ కాలనీ ఎంపీపీ పాఠశాలలో విద్యార్థి చనిపోవడానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ కోరారు. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ రవి బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈనెల 9న టి.సిద్ధు ప్రసన్న అనే విద్యార్థి నాడు-నేడు పనుల నిర్లక్ష్యం కారణంగా మరుగుదొడ్డి పైన ఉన్న సిమెంట్ దిమ్మ పడి చనిపోయాడు. బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా రూ.పది లక్షలు, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్షుడు వి.కన్నబాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సతీష్,భారతి,పవన్,జన్నీ తదితరులు పాల్గొన్నారు.

యువ రచయితకు సన్మానం

ప్రజాశక్తి- మునగపాక రూరల్: కళా రంగానికి, కళాకారులకు నానాటికి ఆదరణ కోల్పోతున్న రోజుల్లో నాటక రంగానికి ఊపిరి పోస్తున్న కళాకారులలో శ్రీలక్ష్మి కళ యూనియన్ కళాకారులు ఒకరని ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు దాడి ముసలినాయుడు అన్నారు. మంగళవారం రాత్రి యువ రచయిత, నటుడు దాడి జగన్నాధరావుకు స్థానిక లక్ష్మీ యూనియన్ కళాకారులు సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టీవీ సీరియల్స్, సెల్ ఫోన్ల మోజులో రంగస్థల ప్రదర్శనలు, వీధినాటకాలకు ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ఇటీవల జగన్నాధరావు రచించిన 'లక్ష్మణ గీత'నాటకం నిరూపించిందన్నారు. ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, కళాకారులు బుద్ద నాగు, పెంటకోట సూరిబాబు, పెంటకోట శ్రీను, చదరం వెంకట సూర్యప్రారావు, పి శివాజీ, దాడి కొండలరావు, పి కాశి, పెంటకోట వెంకట్ పోలమరశెట్టి నూకరాజు, పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే కేసులా..?

ప్రజాశక్తి -రాంబిల్లి : వైసిపి ప్రభుత్వం తీరును, అక్రమాలను ప్రశ్నించే బిసి నేతలపై వరుస అక్రమ కేసులు బనాయిస్తుండటం అన్యాయమని బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణపాలెం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, బీసీల నోరు నొక్కడమే ధ్యేయంగా పాలన చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌లపై శాంతియుత నిరసన చేపట్టేవారితోపాటు బడుగు, బలహీన వర్గాలపై జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుపై అక్రమ కేసులు బనాయిస్తుండటం దుర్మార్గమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దుర్మార్గపు వైసిపి ప్రభుత్వానికి, సిఎం జగన్‌రెడ్డికి బిసిలతోపాటు రాష్ట్ర ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రసాద్ పిలుపునిచ్చారు.

అక్రమ కేసులకు భయపడం : బుద్ద

ప్రజాశక్తి- అనకాపల్లి : ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగా జగదీశ్వరరావు మండిపడ్డారు. బుధవారం స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత మరో కేసులు పెడుతున్నారన్నారు.టీడీపీ హయాంలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహ వైసీపీ నేతలంతా నెత్తి నోరు బాదుకున్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా రూ.60 అవినీతిని కూడా నిరూపించ లేకపోయారని ఎద్దేవా చేశారు. వ్యవస్థల్ని మ్యానేజ్ చేసే చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని నాగ జగదీష్ స్పష్టం చేశారు. సమావేశంలో కోట్ని ఉమ, వేదుల సూర్యప్రభ, భీశెట్టి హేమ, కూరాకుల భారతి పాల్గొన్నారు.

పాఠశాలకు వంట సామగ్రి వితరణ

వంటపాత్రలు అందజేస్తున్న రాంకీఫౌండేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి - పరవాడ: రాంకీ ఫార్మా సిఎస్ఆర్ నిధులతో చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగంగా విశాఖ ఫార్మాసిటీ డిజిఎం. గిరిధర్ భక్తి ఆధ్వర్యంలో అవాడ చీపురుపల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన వంట సామాగ్రి, గ్యాస్ స్టవ్, గ్రైండర్, మిక్సీ లు బుధవారం అందించారు.. ఫౌండేషన్ డిప్యూటీ హెడ్. కనుమెట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే పనులు చేపడుతున్నామన్నారు. నిర్వాసితులు, బాధిత గ్రామాలతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధికి ఇతోధిక సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పి. కనకేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు విక్టోరియా, అన్నాజీరావు కూర్మారావు, రమేష్ బాబు, సౌజన్య, నారాయణరెడ్డి, అరుణ జ్యోతి, భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి- కె.కోటపాడు : :రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, సెట్విస్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్న విద్యాసంస్థలలో విద్యార్థులకు బుధవారం వ్యక్తిత్వ వికాసం, కెరీర్ కౌన్సిలింగ్‌పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ ఎస్ఎ. బాబు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాభి వృద్ధికి అవసరమైన మెలకువలు తెలిపారు. విద్యార్థులకు ఉండాల్సిన లక్ష్యాలు, ఆ లక్ష్యాలను సాధించేందుకు చేయాల్సిన ఏకాగ్రత కృషిని వివరించారు.

కార్యక్రమంలో అయ్యన్న విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఖాశీం, యువజన సర్వీసుల శాఖకు చెందిన సిబ్బంది బి.ఎస్. ప్రకాశరావు, అసిస్టెంట్ మేనేజర్ ఎం.ఎన్. వి. సన్యాశిరావు, పర్యవేక్షకులు ఎస్. వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్, జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీ విజేతలకు అభినందన

ప్రజాశక్తి - యలమంచిలి : బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన క్రియేటివ్ హార్ట్స్ 'వందే వేద భారతం' అంశంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించింది. పాల్గొన్న విద్యార్థులకు బుధవారం సంస్థ అధ్యక్షులు ఆకొండి అంజి ప్రశంసాపత్రాలు, మెమొంటోను అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకొన్న కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులను పాఠశాల హెచ్ఎం వై.వి.రమణ అభినందించారు. డ్రాయింగ్ పోటీల్లో తర్ఫీదు ఇచ్చిన టీచర్ సిహెచ్ రాజేశ్వరిని ఉపాధ్యాయులు, స్కూలు కమిటీ సభ్యులు అభినందించారు.

ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించండి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా రెవెన్యూ అధికారి దయానిధికి బుధవారం జాప్ జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో డిఆర్ఒను కలిశారు.కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉండే ప్రెస్ క్లబ్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు.

దీనికి డిఆర్ఓ దయానిధి సానుకూలంగా స్పందించి కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దాడి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల అజయ్‌ప్రసాద్, ఉపాధ్యక్షులు బి. విజయ్‌కుమార్, కొమ్మోజు రమేష్, గౌరవ అధ్యక్షులు సాయిరాం, జాయింట్ సెక్రటరీ సింగంపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం: మండలంలోని అరిపాకలోని సూర్యప్రకాష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు మండల అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్‌మేన్ కె. అప్పలనాయుడు, కె. రాజారావు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. విలువైన వస్తువులు, సామానులు అగ్ని ప్రమాదానికి గురయినపుడు కార్బన్ డై ఆక్సైడ్ ప్రయోగంతో మంటలను అదుపులోకి తేవడాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. వాగులో నదిలో కొట్టుకుపోయిన వారిని లైఫ్‌బాయ్, లైఫ్ బాక్స్ రోప్‌ను ఉపయోగించి ఎలా రక్షించవచ్చునో వివరించారు. అగ్నిమాపక సిబ్బంది ఎం. శ్యామ్ కుమార్, బి. ఉదయ కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంవిఆర్ ఉచిత తీర్థయాత్రలు

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలంలోని వెంకుపాలెం యాత్రికులతో వ్యాపారవేత్త, ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నిత్య తీర్థయాత్ర బస్ బయలుదేరింది. భక్తులను సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనానికి తీసుకెళ్లారు. యాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సదుపాయంతో పాటు రాత్రి వేళకి కూడా అల్పాహారం సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంవీఆర్ తనయుడు ముత్యాల సతీష్‌ను గ్రామ పెద్దలు, మహిళలు సత్కరించారు.

బీమా తక్షణసాయం అందజేత

ప్రజాశక్తి- కశింకోట : ఇటీవల చనిపోయిన కుండ్ల అప్పలరాజు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా కింద తక్షణసాయంగా రూ.పదివేలను మృతుని భార్య ఇందిరకు ఇఒపిఆర్‌డి ఎన్.రమేష్ అందజేశారు. మృతుని కుటుంబానికి మంజూరైన బీమా మొత్తంలో మిగతా రూ.90 వేలను నామినీ బ్యాంకు ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతదూరమైనా పోరాటం చేస్తూ వెళ్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, విద్యావేత్తల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా ఆంధ్ర ప్రదేశ్‌లో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. అసుర పాలనతో పౌరుల నుంచి ప్రతిపక్షాల వరకూ అందరూ విసిగిపోయారన్నారు. దీనిపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పడికే మొదటి సమావేశం విశాఖ మహా నగరంలో నిర్వహించామన్నారు. తూర్పు గోదావరి, కష్ణ, గుంటూరు, ప్రకాశం, రాయల సీమ, శ్రీకాకుళం తదితర అన్ని ప్రధాన నగరాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. నన్నయ్య యూనివర్సిటీ పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు, చోడవరం ఆర్క్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డీఎస్ ప్రసాద్, మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేసి, ప్రజా ప్రతినిధులను రీకాల్ చేసే విధానాన్ని అమలులోకి తేవాలన్నారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,

సంఘీభావంగా వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు, మేథావులు

అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు బుధ నాగజగదీష్, తదితరులు పాల్గొని సంపూర్ణ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బిసి నేత ఎం. నీల బాబు, టిడిపిఅనకాపల్లి పార్లమెంట్ కార్యదర్శి కోట్ని బాలాజీ, జైభీం పార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కారం వినయ్‌ప్రకాష్, జనసేన నేతలు రామకృష్ణ, శ్రీను, కల్యాణ్, జగదీష్, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ప్రెసిడెంట్ బొడ్డేడ అప్పారావు, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, బిసి ప్రెసిడెంట్ గుడాల సత్యనారాయణ, అనకాపల్లి జనసేన ప్రధాన కార్యదర్శి కళావతి, శాస్త్రవేత్త అనిత, వ్యవసాయ రంగ శాస్త్రవేత్త డాక్టర్ జయచంద్ర, బిఎస్‌పి నేత సూదికొండ మాణిక్యాలరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడాసక్తిని పెంచుకోవాలి

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ప్రజాశక్తి- అనకాపల్లి : విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకోవాలని రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు పిఎన్ వి సత్యనారాయణ కోరారు. బుధవారం విశాఖపట్నం ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక వేల్పులవీధి ఎస్‌కెపిజి జిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీనియర్ వెయిట్ లిఫ్టర్ రిటైర్డ్ సౌత్ సెంట్రల్ రైల్వే క్రీడాకారులు శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే, తమలాగే అనేక ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు పొందవచ్చన్నారు.. రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ వెయిట్ లిఫ్టర్ సౌత్ సెంట్రల్ రైల్వే రమణ మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనకాపల్లిలో ఉమ్మడి విశాఖ జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహణ కు సహకరించిన జీవీఎంసీ కార్పొరేటర్స్ రమేష్, జానకిరామరాజులకు స్కూల్ గేమ్స్ కార్యదర్శి మోటూరు వెంకట నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఎస్‌వి నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

గుడివాడ గురునాథరావుకు ఘననివాళి

విశాఖ కలెక్టరేట్ : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు 68వ జయంతి వేడుకలు బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న గురునాథరావు విగ్రహం వద్ద జరిగాయి. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ దేశంలో పేరొందిన ఇన్ఫోసిస్ సంస్థ విశాఖపట్నంలో ఏర్పాటైందని, వెయ్యి మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. తన తండ్రి గురునాథరావు ప్రజలకు ఉపయోగపడే పనులు చేశారన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ గురునాథరావు తన హయాంలో అనేక మంది ఔత్సాహిక కార్యకర్తలను నాయకులుగా తయారు చేశారని, ఆయన శిష్యరికంలోనే తాను రాజకీయంగా ఎదిగి ఇంతటి వాడిని అయ్యానని చెప్పారు. ఎంపీ ఎంవివి.సత్య నారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, కెకె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

నక్కపల్లి : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, బొల్లం బాబ్జీ, శేషారత్నం, గొర్ల బాబూరావు, పోతంశెట్టి రాజేష్, సూరకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు పాల్గొన్నారు.

అనకాపల్లి : మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు 68వ జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి వైసిపి జిల్లా కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మంత్రులు అమర్, బూడి, ఎంపీ ఎంవివి

పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీకష్ణ పాల్గొన్నారు. మండలంలోని తుమ్మపాల, గోపాలపురం గ్రామంలోఎంపిపి గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో గుడివాడ గురునాథరావు జయంతి నిర్వహించారు. అన్నపూర్ణ బ్యాంకు చైర్మన్ పిడి గాంధీ, సర్పంచు తట్ట పెంటయ్య నాయుడు, ఎంపిటిసి పంచదార్ల కన్నారావు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని పలు గ్రామాల్లో గుడివాడ గురునాథరావు జయంతిని నిర్వహించారు. ఉగ్గినిపాలెంలో ఎంపిపి కలగా లక్ష్మి సర్పంచ్ కలగా గున్నయ నాయుడు, కన్నూరుపాలెంలో జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, సర్పంచ్ శిరపరపు శివ, గ్రామ కార్యదర్శి సత్యారావు, కశింకోటలో మండల ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, సర్పంచ్ మంత్రి జయరజనీ, ఇఒపిఆర్‌డి యన్ రమేష్, పరవాడపాలెంలో సర్పంచ్ బలిజి మంగ ముసలినాయుడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పలుచోట్ల కేక్ కట్ చేసిన వైసిపి నేతలు పంచిపెట్టారు.

ప్రజాసమస్యలపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు ప్రజా సమస్యలు పట్టించుకోలేదని ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి సుందరపు విజయ్‌కుమార్ ఆరోపించారు. బుధవారం పూడి పునరావాస కాలనీ నిర్వాసితులతో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కంటే అతని స్వప్రయోజనాలే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నాడన్నారు. రోడ్లు, ఇతర సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు లాలం చందు ఆధ్వర్యంలో పూడి పునరావాస కాలనీ వైసిపికి చెందిన పైలబాను పైల ప్రసాద్, పైల అప్పారావు, రాజాన చంటి ,రాజన్న రాజు, గోరంట్ల దేవుడు, రమణ, చందక చంటి తదితరులు జనసేన పార్టీలో చేరారు . నూతనంగా పార్టీలోకి చెందిన వారికి జనసేన ఇన్చార్జి విజయ్ కుమార్ స్వాగతం పలికి కండువాలు వేశారు. మాజీ జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు బయలపూడి శ్రీరామదాసు, మోటూరు శ్రీవేణి, సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్, పవన్‌విజయ్, రుత్తల శ్రీను పాల్గొన్నారు.

ముగింపు దశకు లక్ష్మీపురం రోడ్డు

ప్రజాశక్తి-చోడవరం : రూ.50లక్షలతో నిర్మిస్తున్న చోడవరం, లక్ష్మీపురం తారు రోడ్డు పనులు పనులు దాదాపు పూర్తయ్యాయి ఈ రోడ్డు పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో వాహనదారులు, వాకర్స్ ఇబ్బందులకు గురయ్యేవారు. చోడవరం పట్టణంలో ఉన్న వాకర్స్ అందరూ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో సహా ఈ రోడ్డులో వాకింగ్ చేస్తూ ఉంటారు. ఎమ్మెల్యే ధర్మశ్రీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో కాంట్రాక్టర్ సత్యనారాయణ వేగవంతంగా పనులు పూర్తి చేశారు. లక్ష్మీపురం గ్రామస్తులు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బెల్లానికి గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లిలో బెల్లం మార్కెట్‌లో బెల్లం దిమ్మలను, ధరలను బుధవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బెల్లం మార్కెట్‌కు 787 బెల్లం దిమ్మలు వచ్చాయని, 10 కేజీల దిమ్మ రూ.380 నుండి రూ.437 వరకు ధర పలికిందన్నారు. ఈ ధర రైతుకు ఏమాత్రం గిట్టుబాటు కాదన్నారు. 10 కేజీల బెల్లానికి కనీసం రూ. 600 అమ్మాలని కోరారు. ఇప్పటికే చెరుకు సాగు బడి జిల్లాలో బాగా తగ్గిపోయిందని, అనకాపల్లి బెల్లం మార్కెట్ దేశంలోనే రెండో స్థానంలో ఉండేదన్నారు. ఈ మార్కెట్‌కు పూర్వం వైభవం రావాలంటే చెరకు విస్తీర్ణం పెంచాలని కోరారు. అనంతరం మార్కెట్ కమిటీ సెక్రటరీ శకుంతలని కలిసి మాట్లాడారు.. ప్రభుత్వం బెల్లం రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్రాంతిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి- అనకాపల్లి :కోడూరులో జగనన్న కాలనీలో మంజూరు చేసిన కోడూరు-1 లేఅవుట్‌లోని ఇళ్ళ నిర్మాణ పనులను అనకాపల్లి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ సంక్రాంతి లోగా పూర్తిచేసి ప్రజల గృహప్రవేశం చేసే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో 80వ వార్డు ఇంచార్జ్ కొణతల భాస్కర్, బొడ్డపాటి చిన్న రాజారావు, వామల కాశి, జెర్రిపోతుల ధర్మారావు, ఇంటి త్రినాథ్, విల్లూరి శేఖర్, మళ్ల రామచంద్రరావు, కోటిపల్లి శ్రీను, కర్రి ఆదిబాబు, నందవరపు కుమార్ పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి- మునగపాక రూరల్: ఈనెల 15వ తేదీ నుండి 24 వరకు జరిగే దసరా శరన్నవరాఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక సనాతన శివాలయం ప్రధాన అర్చకులు వెలవలపల్లి కోటేశ్వర శర్మ తెలిపారు. ఈ ఉత్సవాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొనే దంపతులు నిర్ణీత రుసుము చెల్లించి, గోత్రనామాలతో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాశక్తి- చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాధాకృష్ణ ప్రారంభించిన వేడుకలో హిందీ హెచ్ఒడి డాక్టర్ బి లక్ష్మి మాట్లాడుతూ, హిందీ భాషను ప్రోత్సహించుటకు, మొదటి సెమ్‌లో ఎక్కువ మార్కుల పొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు. .ప్రస్తుత హిందీ హెచ్ఒ డి డాక్టర్ సూర్యవతి, ప్రిన్సిపాల్ పి కిరణ్‌కుమార్, లైబ్రేరియన్ మాల్యాద్రి సమక్షంలో విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో యు అరుణకుమారి, డి నూకరాజు, బి వేణు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రధాని ప్రశంసలు

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కుసర్లపూడి హైస్కూల్ విద్యార్థులు ప్రధానమంత్రి ప్రశంసలు అందుకున్నారు. దేశవ్యాప్తంగా పరీక్ష విధానంపై మోడీ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న 24 మంది కుసర్లపూడి హైస్కూల్ విద్యార్థులను ప్రధాని మోడీ ప్రశంగిస్తూ ప్రశంశా పత్రాలను పోస్టు ద్వారా పంపించినట్లు హెచ్ఎం శెట్టి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు పరీక్ష గైడ్ టీచర్‌గా వ్యవహరించిన అప్పన రాంబాబును పాఠశాల హెచ్ఎంతో పాటు వైస్ ఎంపిపి సన్యాసినాయుడు, చైర్మన్ జి.రాజుబాబు, ఉపాధ్యాయులు అభినం దించారు.

ప్రశంసలు అందుకున్న విద్యార్థులు

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని గొడిచెర్లలో విద్యుత్ సబ్ స్టేషన్ నుండి రైల్వే ట్రాక్ అవతల ఉన్న గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు వీసం నానాజీ కోరారు. సమస్యను వైసిపి రిజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ట్రాన్స్ కో ఎస్ఇ రాజశేఖర్‌ను సమస్య పరిష్కరించాలని సూచించడంతో బుధవారం ఆయన మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. వీసం రామకృష్ణ, నానాజీ, చుట్టుపక్కల గ్రామ ప్రజలు సమస్యను ఎస్ఈ దృష్టికి తీసుకువెళ్లారు. వేంపాడు సబ్ స్టేషన్ నుండి రైల్వే ట్రాక్ అవతల గల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని, దీంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించాలన్న ఉద్దేశంతో గొడిచెర్లలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రైల్వే ట్రాక్ ఉన్నందున రైల్వే ట్రాక్ అవతల గల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం లేదని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం అధికారులు స్పందించి గొడిచెర్లలో విద్యుత్ సబ్ స్టేషన్ నుండి మెరక గ్రామాలకు విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు ఎస్ఈ రాజశేఖర్ సబ్ స్టేషన్, రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రైల్వే ట్రాక్ అవతల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు అంచనా వేసి, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానిక ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. త్వరితగతిన పనులు ప్రారంభించి గొడిచెర్లలో విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

పరిశీలిస్తున్న ట్రాన్స్ కో ఎస్ఇ

13న బిఎస్‌పి బైక్‌యాత్ర

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం నియోజక వర్గంలోని ఆదివాసి గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చాలని బిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న బైక్ యాత్ర చేపట్టనున్నట్లు ఆ పార్టీ ఇంచార్జ్ బొట్టా నాగరాజు వెల్లడించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ యాత్ర ఈనెల 13 నుండి 16 వరకు జరుగుతుందని 16న నర్సీపట్నంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజవర్గం కన్వీనర్ గంగాధర, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

గొలుగొండలో బుక్‌లెట్‌ను ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని పెదబోదుగల్లం హైస్కూలులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గొడిచెర్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. స్థానిక తెలుగు ఉపాధ్యాయులు ఎస్‌విఎస్ ఆచార్యులు ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగా చేయడంతో కలుగు ఉపయోగాలను తెలియజేశారు. ప్రతిరోజు యోగాసనాలు చేయడంతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ అంబేద్కర్, వైద్యులు మురళీ కృష్ణారెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని జి.కొత్తపల్లి ఎంపీపీ పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పరిషత్ సీఈవో శ్రీరామ్ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకెంతో మేలు చేసే ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అంతా వినియోగించు చుకోవాలని కోరారు. ప్రజావైద్యంపై నమ్మకం పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పట్నాల గోపి. రాజేంద్రప్రసాద్, రమేష్, విఆర్ఓ సత్యం నాయుడు, వైసిపి నాయకులు కొల్లి శ్రీనివాసరావు, రాంకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

గొలుగొండ: పేదలందరికి ఆరోగ్య భరోసా కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు అన్నారు. కొత్తఎల్లవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ, మండలంలో ఒక గ్రామం చొప్పున ప్రతీ రోజు వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. ఈ శిబిరంలో 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని, ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఇద్దరు పిహెచ్‌సి వైద్యులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా స్పెషలిష్ట్ డాక్టర్లు లత, గ్రేస్ కేతలిక్, వైద్యులు ధనుంజయ, మధుసూధన్, పి.శ్యామ్, అశ్వనిశైలజ, గాయత్రి, లత లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : గోపాలపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిపి గొర్లి సూరిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిఇఒ నరసింహారావు, ఇఒపిఆర్‌డి ధర్మారావు, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, కరణం సత్తిబాబు, తాతారావు ,వార్డు మెంబర్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్: మండలంలోని గంటవానిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజుప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, ఎంపిపి మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చంనాయుడు, పొలిమేర గణేష్, కాంగ్రెస్ జగన్ పాల్గొన్నారు.

కె. కోటపాడు : కింతాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్ సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు నాయకులు పల్లా రాజేశ్వరరావు , వర్రీ రామనాయుడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ఎం జగన్నాధపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు సందర్శించారు. వైద్యసేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, భీముని వెంకటేశ్వరరావు, ఎస్ కాశీనాయుడు, కోన బుజ్జి, దేశ శెట్టి శంకర్రావు, లాలము రాంబాబు, పిన్నమరాజు వాసు, రావి శోభన్ బాబు పాల్గొన్నారు.

దేవరాపల్లి: మామిడిపల్లి తిమిరం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. వైద్యసేవలపై ఆరాతీశారు శిబిరాలకు వచ్చిన రోగులను ఆప్యాయంగా పలకరించారు. వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి కర్రి సత్యం, ఎంపిపిలు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, రెడ్డి జగన్ మోహన్, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

కశింకోట: మండలంలోని యన్‌జి పాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యులు డాక్టర్ రవితేజ, ప్రసాద్,మనీషా, తిరుపతిరావు పాల్గొని, 352 మందికి ఆరోగ్య తనిఖీ నిర్వహించారు ఉచిత మందులు పంపిణీ చేశారు సర్పంచ్ కలిగెట్ల నూకరత్నంనాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

చోడవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లో ప్రముఖ వైద్యులు బండారు సత్యనారాయణ పాల్గొని రోగులకు వైద్యపరీక్షలు చేశారు. వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. స్థానిక ఎంపిపి గాడి కాసు, దేవరపల్లి రవి, సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీను, ఈవో నారాయణరావు, ఒరుగంటి నెహ్రూ బాబు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని నేరెళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వారిని వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం వైద్యులను సన్మానించారు. ఈ శిబిరంలో అంగన్‌వాడీల ఆధ్వర్యాన పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యామి విజయ్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షులు కె.లక్ష్మణరావు, ఐసిటిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, స్థానిక సర్పంచ్ దమయంతి, శంకర్రావు, ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

దేవరాపల్లిలో పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలిస్తున్న బూడి

గృహ నిర్బంధంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితను విశాఖపట్నంలో గృహ నిర్బంధం చేయడం అన్యాయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం తెలిపారు. మండలంలోని పెనుగొల్లు గ్రోయిన్, వరహానది గట్టు, పోలవరం ప్రాథమిక పాఠశాల ఊరికి రెండు కిలోమీటర్ల దూరం ఉండటం వంటి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళాల్సి ఉడగా గృహ నిర్బంధం చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులను, అధికారులను విచారించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, రావి రమణబాబు, తుమ్మపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తున్న ఎంపిపి

సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కొవ్వూరు గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామంలో సిసి రోడ్ల పనులు చేపట్టడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపిపికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు యర్రంశెట్టి రాజారావు, కోపరేటివ్ డైరెక్టర్ యర్రంశెట్టి బాబురావు, మలసాల రమణాజీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చినబాబు పాల్గొన్నారు.

భువనేశ్వరితో మహిళా నాయకులు

భువనేశ్వరిని కలిసిన మహిళా నేతలు

ప్రజాశక్తి-కొత్తకోట: మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని చోడవరం టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణిగోవిందరావు తదితరులు బుధవారం కలిసి పరామర్శించారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరిని కలిసిన వారిలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణమ్మ, యలమంచిలి మాజీ జడ్పీటీసీ రాజాన నారాయణమ్మ, బత్తుల లక్ష్మీ ఉన్నారు.

మరమ్మత్తు పనులు చేపడుతున్న సిబ్బంది

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి విద్యుత్ లైను చినదొడ్డిగల్లు - అప్పలరాజుపేట మధ్య మంగళవారం అర్ధరాత్రి సమయములో కేబుల్ మరమ్మత్తుకు గురి కావడంతో మెరక గ్రామాలకు 24 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.ట్రాన్స్ కో ఎఇ కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం రాత్రి 7 గంటల వరకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి మెరక గ్రామాలు అప్పలరాజుపేట, గుల్లిపాడు, రేబాక, రేవళ్ళు, తిరుపతి పాలెం, దోసలపాడు, జి.జగన్నాధపురం, రమణయ్యపేట, డొంకాడ, గొడిచెర్ల, కొత్తూరు, చీడిక, చీడిక కొత్తూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగిందని ఏఈ కృష్ణ తెలిపారు .

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రామారావుపేట కోఆపరేటివ్ సొసైటీ వద్ద బుధవారం వ్యవసాయ కో-ఆపరేటివ్ బ్యాంకు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 123 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 42 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సన్యాసి నాయుడు, పీఏసీఎస్ ప్రెసిడెంట్ సింగంపల్లి పైడి రాజు, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ వరహాలు, శంకర్ ఫౌండేషన్ క్యాంపు డెప్యూటీ మేనేజర్ అరుణ్ కుమార్, క్యాంపు కోఆడినేటర్ అశ్వని కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దమయంతి

ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో శాఖా గ్రంధాలయంలో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం గ్రంధాలయధికారిని పి.దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్రాంత గ్రంధాలయధికారి జి.మురళీకృష్ణ మాట్లాడుతూ, ఇష్టపడి చదివితే అనుకున్నది సాధించడం సులువని, బాగా చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు వివరించారు. బాలికల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయని పి.అచ్చమ్మ మాట్లాడుతూ, ఆడపిల్లలు మంచి ఆలోచనలతో నడవడికను అవలంభించాలని కోరారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభాకరరావు మాట్లాడుతూ, బాల్యవివాహాలు, ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని కోరారు. దమయంతి మాట్లాడుతూ, గ్రంధాలయంలో పుస్తకాలు చదివి జ్ఞానాభివృద్ధి పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ మినీ స్టేడియం పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు..

బైక్ నుంచి జారి పడుతున్న వాహనదారులు

శిథిల రోడ్లతో ప్రమాదాలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం నుండి గురొందర పాలెం వెళ్లే రహదారి శిథిలమవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ గ్రామం నుండి నిత్యం అనేక వందల మంది ప్రయాణికులు ప్రయాణిస్తూ అనేక పనులు పై పట్టణం చేరుకుంటారు. బుధవారం స్కూటీ పై గోవింద్ అనే యువకుడు తన స్నేహితుడుతో ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలయ్యాయి. దీంతో కొంతమంది యువకులు పొలంలో ఉన్న మట్టినితో గోతులు పూడ్చి తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ పెద్దలు, నాయకులు స్పందించి రోడ్డు బాగు చేయాలని కోరారు. కనీసం మరమ్మత్తులైన చేపట్టి రోడ్డు బాగు చేయాలని గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదనను వ్యక్తం చేసారు.

కాలపరిమితి సర్క్యులర్‌పై..

విఒఎల ఆగ్రహం

- విశాఖ, అనకాపల్లిల్లో ఆందోళనలు

కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లో బుధవారమూ విఒఎలు ఆందోళన కొనసాగించారు. పని భారం తగ్గించాలని, కనీస వేతనం ఇవ్వాలని పెద్దపెట్టున నినదించారు. వందలాది మంది రాకతో అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

అనకాపల్లి కలెక్టరేట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న విఒఎలు

ప్రజాశక్తి -అనకాపల్లి : మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు, ఉద్యోగ భద్రత, ఇతర డిమాండ్లలో వెలుగు విఒఎల 36గంటల నిరవధిక ధర్నా బుధవారం కలెక్టరేట్ ముట్టడితో ఉద్రిక్తంగా ముగిసింది. సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న విఒఎలను మూడేళ్లకే ఇంటికి పంపాలని ఇచ్చిన 64 సర్క్యులర్‌ను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి మాట తప్పరన్నారు. వివోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపా దేవి మాట్లాడుతూ, విఒఎల విధుల నిర్వహణ దినదినగండంగా మారిందని, రోజుకు దాదాపు 15గంటల పనిఒత్తిడితో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సంబంధం లేని పనులకు టార్గెట్లు ఇచ్చి ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు విఒఎలసమస్యలను పరిష్కరించకుంటే డిసెంబ్‌లో చలోకలెక్టరేట్ ఆందోళన తప్పదని హెచ్చరించారు. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు పెద్దఎత్తున విఒఎలు గేటు వద్దకు రావడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులతో వాగ్వాదం, ఘర్షణ చోటుచేసుకుంది. చివరకు డిఆర్ఒ దయానిధికి వినతిపత్రం అందించారు. కార్యక్రమానికి తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి, ఐద్వా నాయకులు బి.మాణిక్యం డిడి వరలక్ష్మి, సిఐటియు నాయకులు దేవున్నాయుడు, సోమునాయుడు తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న విఒఎలు

విశాఖ కలెక్టరేట్ : ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) సంఘం ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రెండో రోజైన బుధవారమూ నిరసన దీక్ష కొనసాగింది. సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మెర్జ్ సిస్టమ్‌ను ఆపాలని, అన్ని రకాల బకాయిలూ చెల్లించాలని అన్నారు. లోకో యాప్‌వర్క్ కోసం 5జి మొబైల్‌ను ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. వాలంటీర్ ఐడితో విఒఎలతో పని చేయించరాదన్నారు. మహిళా మార్టుల్లో సరుకుల కొనుగోలు విషయంలో లక్ష్యాలను విధించి వేధింపులకు గురి చేయడం తగదన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు పి.అపర్ణ, కార్యదర్శి పి.కంచెమ్మ, కోశాధికారి యు.పార్వతి తదితరులు పాల్గొన్నారు. సిఐటియ జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి - ఎస్.రాయవరంలో జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికై జగనన్నకు చెబుదాం కార్యక్రమం ముఖ్యోద్దేశమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.హెల్ప్ డెస్కు, సుమారు 13 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులను ఆన్లైన్ రిజిస్టర్ చేసి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, డిఆర్డివో పీడీ లక్ష్మీపతి, ఆర్డివో జయరామ్, డిఎంహెచ్వో హిమంత్, తహసీల్దార్ కే.విజయ్ కుమార్, ఎంపిడివో రామచంద్రమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద్ రావు,ఇతర శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

గర్భిణులపై దృష్టి సారించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హేమంత్

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హేమంత్ సందర్శించారు. మండల కేంద్రంలో జరిగిన "జగనన్నకు చెబుదాం" కార్యక్రమంనకు హాజరైన ఆయన పి.హెచ్.సిని సందర్శించారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులు, ఫీల్డ్ రికార్డులను తనిఖీ చేసి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు, గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీలకు, ఇతర ఫీల్డ్ సిబ్బందికి దిశా, నిర్దేశం చేశారు. గర్భిణీల, ప్రసవాల నమోదు, వ్యాధి నిరోధక టీకాలు, రక్త హీనత కలిగిన పిల్లలు, కౌమార బాల, బాలికల వివరాలు నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. అంతరం మెడికల్ ఆఫీసర్లు ఎస్ఎస్వి శక్తి ప్రియ, వాసంతిలతో మాట్లాడారు.స్థానిక ఎం.పి.యు.పి స్కూల్ ను సందర్శించి రక్తహీనత కలిగిన విద్యార్థులకు ప్రతి రోజు ఐరన్ మాత్రలు వాడుతున్నారా లేదా అని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టి.నాగేశ్వరరావు, పిహెచ్ఎన్ ఎం రత్న సఖి, హెల్త్ సూపర్వైజర్ ఎస్ఎస్ వి ప్రకాష్,హెల్త్ విజిటర్ ఎస్.సూర్య కుమారి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు పిఎన్వి ఎస్ ప్రసాద్, బి.ప్రేమ్ కుమార్, హెల్త్ సెక్రెటరీ ఎన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఒ

20న కృష్ణదేవిపేటలో దీక్ష

ప్రజాశక్తి-గొలుగొండ:కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయానికి స్వాతంత్ర్య సమరయోధులు, గిరిజన యోధులు గాం గంటం దొర, మల్లు దొరల పేర్లు పెట్టాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో ఒక రోజు దీక్ష తల పెట్టినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయానికి సమ్మక్క, సారక్కల పేర్లు నిర్ణయించారని, ఈ విధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడానికి అల్లూరి, గంటం సమాధులు ఉన్న కృష్ణదేవిపేటలో ఒకరోజు దీక్ష చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దీక్షా శిబిరానికి జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శులు అంబటి వరహాలరాజు, శ్యామల వరలక్ష్మిలు కన్వీనర్లుగా వ్యవహరిస్తారని ఆయన ప్రకటించారు.

సెలవు దినాల్లో పాఠశాలలు తెరిస్తే గుర్తింపు రద్దు

ప్రజాశక్తి- మాడుగుల రూరల్: సెలవు దినాలలో పాఠశాలలో తరగతులు నిర్వహిస్తే గుర్తింపు రద్దు చేస్తామని బుధవారం మాడుగుల ఎంఈఓ బి దేవుడమ్మ హెచ్చరిక జారీ చేశారు. బాలల హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలో రెండవ శనివారం, ఆదివారం వంటి సెలవు దినాలలో ప్రత్యేక తరగతులు లేక బోధన నిర్వహిస్తే ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కమిషన్ ఉత్తర్వుల మేరకు ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ విషయాన్ని ఆయా పాఠశాలల యాజమాన్యాన్ని గమనించి నడచుకోవాలని ఎంఇఒ దేవుడమ్మ సూచించారు.